ప్రజాశక్తి

బుధవారం 22 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

వైద్య రంగంలో విప్లవకారుడు..!

కమ్యూనిస్టు డాక్టర్ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి .. ఈ పేరు వింటే నెల్లూరుజిల్లాతో పాటు పరిసరప్రాంతాల్లోని పలు జిల్లాల ప్రజలకు 'రామచంద్రరెడ్డి ప్రజా వైద్యశాల' గుర్తుకు వస్తుంది. దశాబ్ధాలుగా పేద ప్రజలకు ఆ ఆస్పత్రి సిబ్బంది అందించే నిస్వార్ధ సేవలు గుర్తుకువస్తాయి. ప్రజా వైద్యుడిగా, కమ్యూనిస్టు డాక్టర్‌గా, వైద్యరంగంలో విప్లవకారునిగా రామచంద్రారెడ్డి ప్రజా హృదయాల్లో చిరస్మరణీయులుగా మిగిలిపోయారు. డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో 1915 జనవరి 21న వెంకట రామిరెడ్డి, శేషమ్మ దంపతులకు జన్మించారు. దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చపల్లి సుందరయ్యకు తమ్ముడైన రామచంద్రారెడ్డి గ్రామంలోనే ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకున్నారు. చిన్పటి నుంచి సోదరులు ఇద్దరికీ అభ్యుధయ భావాలుండేవి. చదువులో రామచంద్రారెడ్డి దిట్ట. 1926లో డాక్టర్ రామచంద్రారెడ్డి మద్రాసులోని ట్రిప్లికేన్‌లోని హిందూ హైస్కూలో చేరారు. 7,8,9 తరగతులు అక్కడే చదివారు. కాలేజీ పూర్తి చేసిన తరువాత ఇంజినీరింగ్, మెడిసన్ రెండింటిలో ఆయనకు సీటు వచ్చింది. డాక్టర్ అయితే ప్రజలకు సేవచేయవచ్చుననే భావనతో సుందరయ్య ఆయనను మెడిసిన్ చేర్పించారు. మద్రాసులో చుదువుకునే రోజుల్లోనే మద్రాసు స్టూడెంట్ అర్గనైజేషన్ (ఎంఎస్ఒ)ను రామచంద్రారెడ్డి ఏర్పాటు చేశారు. ఆ సంఘాన్ని 1936 ఆగస్టు 12న ఏర్పడిన ఎఐఎస్ఎఫ్‌లో ఆ సంఘాన్ని విలీనం చేశారు. అనంతరం విద్యార్థి సంఘంలో ఆయన బలమైన నాయకులుగా ఎదిగారు. 1938లో మెడిసన్ పూర్తి చేసి సుగుణను వివాహం చేసుకున్నారు. అప్పటికే పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఉన్నారు. తమ సోదరుల వాటాకు వచ్చిన ఆస్తి మొత్తం పార్టీ కోసం ఖర్చు చేశారు. అన్న ఆశయం కోసం 1938లో నెల్లూరు లోని బార్కాస్ సెంటర్‌లో " పీపుల్స్ పాలి క్లినిక్ ' ను ప్రారం భించారు. తన భార్య సుగుణ, మిత్రుడు సోమయ్యతో కలిసి ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు.

డాక్టర్ రామచంద్రారెడ్డి

నెల్లూరులోని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల

ప్రజా వైద్యులుగా గొప్ప పేరు..!

డాక్టర్ రామచంద్రారెడ్డిది వైద్యులుగా ప్రత్యేక శైలి! ప్రజా వైద్యుడుగా పేరు తెచ్చుకున్నారు. పేద ప్రజలకు వైద్య సేవలందించేవారు. 1950లో తిరిగి శంకర అగ్రహారంలో వైద్యశాలను ప్రారంబించారు. కొందరు మిత్రులు, సిబ్బంది సహకారంతో దానిని విస్తరించారు. ఆయన వైద్యం అతి సాధారణంగా ఉండేవి. ఎక్కడా

▶ 2లో

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , నాయకులు

సంక్షోభంలో రవాణా రంగం

ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్

ప్రజాశక్తి-నెల్లూరు

పజా జీవితంలో రవాణా రంగం కీలక భూమికను పోషిస్తుందని ఎంతో మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని ఈ రంగాన్ని సంక్షోభంలో నెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలో నిర్వహించబోతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని మంగళవారం నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రవాణా రంగానికి చెందిన కార్మికులకు 'రవాణా రంగంలో వస్తున్న మార్పులు- కార్మికులపై ప్రభావం' అన్న అంశంపై సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ హాజరయ్యారు.

▶ 2లో

విద్యుత్‌షాక్‌తో ఇద్దరు గిరిజనులు మృతి

ప్రజాశక్తి-దగదర్తి

విద్యుత్ షాక్‌తో ఇద్దరు గిరిజనులు మృతి చెందారు. ఈ దుర్ఘటన దగదర్తి మండలం తడకలూరులో మంగళవారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. తడకలూరుకు చెందిన మనోహర్, మహలక్ష్మమ్మలు గేదెలకు అవసరమైన పచ్చిగడ్డి కోసం ఆటోలో తలమంచి మేజర్ కాలువ పైన ఆటోలో వెళుతుండగా ఆటో ప్రమాదానికి గురైంది. ఆటో బోల్తా పడే సమయంలోనే మనోహర్, మహలక్ష్మమ్మలు ఆటోలో నుంచి బయటకు దూకేయడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. పొలాల్లో బోల్తా పడిన ఆటోను పైకి తీసుకువచ్చేందుకు స్థానిక గిరిజనులను సాయం కోరగా, వెళ్లిన దాసరి పోలయ్య (46), మాణికుల నరసయ్య (21)

▶ 2లో

మృతిచెందిన గిరిజనులు

లెనిన్‌కు ఘన నివాళి

ప్రజానాట్య మండలి ప్రచార జాతా

పిఆర్‌సి చైర్మన్‌ను నియమించాలి :యుటిఎఫ్

కందుకూరులో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నేత ముప్పరాజు కోటయ్య

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ

సిపిఎం విస్తృత ప్రచారం

▶ 8లో

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలోని అధికారులందరూ సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఒ. ఆనంద్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ నినాదాలతో ఏర్పాటు చేసిన మెగా ఫ్లెక్సీని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు, హైస్కూల్లో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండిరగ్‌లో వున్నట్లు డిటిసి తెలిపారు.

▶ 2లో

భద్రత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

వైద్య రంగంలో విప్లవకారుడు..!

మొదటి పేజీ తరువాయి

నయం కాని జబ్బులను గుర్తించి , వైద్యం చేసేవారు. అతి తక్కువ మందులతో ఎంతటి రోగానైనా నయం చేసే వారు. వైద్యులుగానే కాకుండా ప్రజా ఉద్యమ నేతగాను గుర్తింపు పొందారు. నెల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఏ ప్రజా సమస్య వచ్చినా తానున్నానంటూ కదిలేవారు. ఆ తరువాత కాలంలో ఆయనకు డాక్టర్ శేషారెడ్డి జతకలిశారు. కావలి ప్రాంతంలో విశ్వోదయ విద్యా సంస్థలు స్థాపించడం వెనుక ఆయన ప్రోత్సాహం ఉంది. నెల్లూరు ప్రాంతంలో హైస్కూల్స్ లేకపోవడంతో దొడ్ల రామచంద్రారెడ్డి (డిఆర్)ను పోత్సహించి 100 ఎకరాల్లో విద్యా సంస్థలను స్థాపింపజేశారు. 1967 ఏప్రిల్ 7న రామచంద్రారెడ్డి కన్నుమూశారు. నెల్లూరుతోపాటు, చుట్టుపక్కల కమ్యూనిస్టుపార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు లక్షలాదిగా ఆయన అంతిమయాత్రకు తరలివచ్చి అంతిమ వీడ్కోలు ఇచ్చారు. మరణానంతరం ఆయన ఏర్పాటు చేసిన ఆస్పత్రి 'డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల'గా మారింది. రామచంద్రారెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

శ్మశానానికి స్థలం కేటాయించాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని పరకంరపాడు దళిత కాలనీ వాసులకు శ్మశాన స్థలం కేటాయించాలని సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో కార్యకర్తలు రెవెన్యూ కార్యాలయానికి చేరుకొని తాసిల్దారు జీ స్వర్ణకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిపోతున్న దళితులకి శ్మశాన స్థలం లేకపోవడం దారుణమన్నారు. ఏటి గట్టు దగ్గర చెట్ల దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో మృతదేహాలను ఖననం చేయాల్సి వస్తుందని, ఫలితంగా కొందరు పెత్తందారులు అభ్యంతరం చెబుతున్నారని గ్రామ సర్పంచి కొల్లా కొండయ్య ఆవేదన వ్యక్తం చేశారు సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి గంటినపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య రామకృష్ణయ్య గుడ్లూరు సిపిఎం కార్యదర్శి కొట్టె వెంకయ్య, పాలకేర్పి నాగేశ్వరరావు పడకంటిపాడు గ్రామ సర్పంచి వల్ల కొండయ్య దత్తాత్రేయ తదితరులు తహశీల్దార్, జి స్వర్ణ, ఎంపీడీవో వై వెంకటేశ్వరరావులకు వినతిపత్రాలు అందజేశారు.

సుధాకర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచవరం ఇన్‌ఛార్జి పశు వైద్యశాల వైద్యాధికారిగా డాక్టర్ ఎస్ సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. మాచవరంలో పనిచేస్తున్న వైద్య అధికారి డాక్టర్ ఇ చెన్నకేశవులు ఎడిగా పదోన్నతి పొంది తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం వెళ్లారు. కందుకూరు మండలం కోవూరు పశు వైద్యాధికారిగా వున్న ఎస్ సుధాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు.. సుధాకర్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలు, పశువులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తామని పేర్కొన్నారు. జెడి డాక్టర్ రమేష్ నాయక్, ఎడి డాక్టర్ శ్రీధర్ రావు, ఏడి డాక్టర్ జె వి చంద్ర మోహన్ సూచనలు , సలహాలు మేరకు ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేస్తామన్నారు.

డాక్టర్ సుధాకర్

విద్యుత్ షాక్‌తో ఇద్దరు గిరిజనులు మృతి

మొదటి పేజీ తరువాయి

పొలంలో ఉన్న కరెంట్‌తీగలకు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మతి చెందారు. పోలయ్యకు భార్య నలుగురు పిల్లలు ఉండగా, నరసయ్యకు ఇంకా వివాహం కాలేదని తెలిసింది. దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్, ట్రాన్స్‌కో ఎఇ దస్తగిరి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సంక్షోభంలో రవాణా రంగం

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్ ధరలు విపరీతంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పెంచేశాయన్నారు. అంతటితో కాకుండా రకరకాల పన్నుల పేరుతో అధిక మొత్తంలో నగదు వసూళ్లు చేస్తూ రవాణా రంగం కార్మికులపై ఆర్థిక భారాలు మోపుతున్నాయన్నారు. ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల వల్ల ఆర్‌టిసి సంస్థ నాశనం అయిపోతుం దన్నారు.రవాణా రంగం ఆదాయ వనరుల్లో ఒకటిగా ఉంటూ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగాన్ని ప్రయివేట్ శక్తులకు ఓలా, ఓబే వంటి కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.రాష్ట్రంలో అధికారంలోని టిడిపి ప్రభుత్వం ప్రజలు ఇప్పటి వరకు ఆర్‌టిఏ కార్యాలయం నుంచి తీసుకుంటున్న డ్రైవింగ్ లైసెన్స్, వాహన పర్మిట్ ఇచ్చే అధికారాన్ని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించేలా కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో 47 సంవత్సరాల తరువాత సిపిఎం రాష్ట్ర మహాసభలు నిర్వహించుకొనే అవకాశం రావడం సంతోషకరమన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి కార్మిక కుటుంబం కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు ఎన్నటికీ మరువలేనివన్నారు. ఈ పోరాటాల్లో ఎంతో మంది కార్యకర్తలను కోల్పోయమన్నారు. మతతత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటాలు చేసిన చలపతి, చెంచలయ్యలను కోల్పోయామని, వారి త్యాగాలను స్మరించుకుంటూ కార్మిక కర్షక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేందుకు ఈ మహాసభల్లో ప్రతినిధి వర్గం దశ దిశ నిర్ణయం చేస్తారన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలు నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఎటువంటి పాలన సాగించిందో అదే రకమైన పాలన కొనసాగిస్తుందన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండటం వల్లనే ఇటువంటి ప్రభుత్వాలను నిలదీయగలమన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నా రవాణా రంగాన్ని పరిరక్షించుకొనేందుకు ఎటువంటి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలో ఈ మహాసభల్లో ప్రతినిధి వర్గం చర్చలు నిర్వహించి నిర్ణయం తీసు కుంటుందన్నారు. ప్రభుత్వం చట్ట సవరణల్లో భాగంగా రవాణా రంగానికి సంబంధించిన చట్టాన్ని సవరణ చేసిందని, ఈ సవరణల వల్ల పొరపాటున ప్రమాదాలు జరిగితే రవాణా రంగం కార్మికులు తమ జీవిత కాలాన్ని కారాగారంలో గడిపే విధంగా శిక్షలు విధించేలా నిర్ణయాలు తీసుకుందని, ప్రభుత్వ అవగాహన లోపంతో తీసుకున్న ఈ నిర్ణయం రవాణా రంగం కార్మికులను తీవ్రమైన ఆందోళనలకు గురి చేస్తుందన్నారు. ఇటువంటి సమస్యల పరిష్కారానికి ఎటువంటి పోరాటాలు నిర్వహించాలో మహాసభల్లో నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌కి జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.వి.రాజా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, లారీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దమోదరరెడ్డి, ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి మురళీ, రూరల్ అధ్యక్షులు శ్యాంసన్, ఎన్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రాజశేఖర్, జిల్లా టాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాలకొండయ్య, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు సురేష్ పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న కార్మికులు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లావ్యాప్తంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడమే ఈ మాసోత్సవాల ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. ట్రాన్స్‌పోర్టు, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన సుమారు 50 ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారని చెప్పారు. ఆర్అండ్‌బి రహదారులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్‌కు సంబంధించి ఉపాధిహామీ ద్వారా రహదారుల నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. మరో మూడునెలల్లోగా ఈ ప్రమాదభరిత ప్రాంతాల్లో అన్ని నివారణ చర్యలు పూర్తిచేస్తామన్నారు. రెండు జాతీయ రహదారుల పనులు కూడా త్వరలో పూర్తి కానున్నట్లు చెప్పారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టేకెన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు. హిట్ అండ్ రన్ కేసుల విషయంలో బాధితులకు ఇన్సూరెన్స్ నష్టపరిహారం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. .ఎస్‌పి సౌజన్య, డిటిసి చందర్, ఆర్‌టిఓలు శ్రీచందన, సుధాకర్‌రెడ్డి, ఎన్‌హెచ్ఎ పిడి చౌదరి, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ ఖాదర్‌వలి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ , మున్సిపల్ ఎస్ఈలు గంగాధర్, అశోక్‌కుమార్, రామ్మోహన్, మార్కెటింగ్‌శాఖ ఎడి అనిత, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం వలేటి వారిపాలెం ఎస్సై మరిడి నాయుడు ఆధ్వర్యంలో జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ యాక్సిడెంట్, హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చన్నారు.ఏఎస్ఐ బ్రహ్మయ్య కానిస్టేబుల్ రాజు, కిషోర్ ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు :రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు కందుకూరు పట్టణంలో పోలీసు శాఖ నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాలలో స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కందుకూరు పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు విద్యార్థులు రోడ్డు భద్రతపై నినాదాలు చేసుకుంటూ ప్రజలకి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పోలీసులకు సహకరించాలని, రోడ్డు భద్రత అనేది ప్రజలందరి బాధ్యత అని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ షేక్ షానాజ్ బేగం మాట్లాడారు. కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు, పోలీస్ స్టేషన్ ఎస్ఐ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కందుకూరులో..

వలేటివారిపాలెంలో..

పలుచోట్ల పొలం పిలుస్తోంది..!

గుడ్లూరులో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని నూకవరం ,కాకుటూర్ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నూనె గింజలు సాగు లాభదాయంగా ఉంటుందన్నారు. నువ్వు పంట సాగు చేసుకుంటే లాభ దాయంగా ఉంటుం దన్నారు.

గుడ్లూరు రూరల్ :నాయుడు పాలెం , చినలాట్రపి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో గ్రామ వ్యవసాయ సహాయకుల అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ వ్యవసయ సహాయకులు గీత, గ్రామ ఉద్యాన సహాయకులు జగదీష్ %హావీజ% నుండి వెంకటేశ్వర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మోపాడు , మాచవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. రాము మాట్లాడుతూ ప్రస్తుతం వరి రకం కె ఎన్ ఎం 1638 చిరు పొట్ట నుండి కంకి దశలో ఉందని కావున రైతులు పైపాటుగా వేసే కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి యూరియా 50 కేజీ పోటాష్ 20 కేజీలు ఒక ఎకరానికి వాడాలన్నారు. రెండు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ. రమణయ్య, సి. హెచ్. రోని రెచ్చల్, వ్యవసాయ మార్కెట్ యార్డు అసిస్టెంట్ కె. అశోక్ , రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో..

నెల్లూరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరులోని పలుచోట్ల పారిశుధ్యం అధ్వానంగా ఉంది. స్టోన్‌హౌస్‌పేట, నవాబుపేట, శెట్టిగుంట రోడ్డు, రంగనాయకులపేట తదితర డివిజన్లలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యం. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగనునకు కృషిచయాలని పలువురు కోరుతున్నారు.

In The Court of The senior Civil Judge, Kavali
I.A.No. 278/2023
I.P.No. 19/2020

Between :
గోగుల సుధాకర్ – పిటిషనర్
Vs
గద్దె మాలకొండయ్య
మరియు ఇతరులు – రెస్పాండెంట్లు

To,
R4) **Tammineni Venkateswarlu,** S/o Not known, Hindu, aged about 40 years, Kammavari palem vil / post, Jaladanki Mandal, S.P.S.R. Nellore District.
R11) **Talluru Rajamma,** C/o Raja Reddy, aged about 35 years, Ramaswamy Palem, Kaligiri Mandal, SPSRNellore Dt.
R14) **Pulivarthi Prathap Naidu,** S/o Sambaiah, Hindu, aged about 35 years, Kammavari palem Vil/Post, Jaladanki Mandal S.P.S.R. Nellore.
R15) **Pulivarthi Prasanna,** D/o Sambaiah, Hindu, aged about 30 years Kammavari palem Vil / Post. Jaladanki Mandal, S.P.S.R. Nellore District. (R14, R15 are L.Rs of R5) అనువారికి,

ఈ నంబరు పిటిషన్‌లో పిటిషనరు పిటిషన్ దాఖలు చేసుకొని, మీకు ఎన్ని సమన్లు పంపినా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పత్రికాప్రకటన ద్వారా తెలుపమన్నందున, మీకు నోటీసు నిమిత్తం **తే.27-01-2025ది.**కి పై కోర్టులో వాయిదా వేయబడి ఉన్నది. ఆదినం **పగలు 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజర్జై, అక్షేపణలు తెలుపు కొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
జి.కృష్ణ మోహన్,
పిటిషనర్ తరుపు న్యాయవాది, కావలి.

In The Court of The senior Civil Judge, Kavali
I.P.No. 19/2020

Between :
గోగుల సుధాకర్ – పిటిషనర్
Vs
గద్దె మాలకొండయ్య
మరియు ఇతరులు – రెస్పాండెంట్లు

To,
R4) **Tammineni Venkateswarlu**, S/o Not known, Hindu, aged about 40 years, Kammavari palem vil / post, Jaladanki Mandal, S.P.S.R. Nellore District.
R11) **Talluru Rajamma,** C/o Raja Reddy, aged about 35years, Ramaswamy Palem, Kaligiri Mandal, S.P.S.R. Nellore District.
R14) **Pulivarthi Prathap Naidu,** S/o Sambaiah, Hindu, aged about 35 years, Kammavari palem Vil/Post Jaladanki Mandal, S.P.S.R. Nellore.
R15) **Pulivarthi Prasanna**, D/o Sambaiah, Hindu, aged about 30 years Kammavari palem Vil/Post. Jaladanki Mandal, S.P.S.R. Nellore District. (R14,R15 are L.Rs of R5) అనువారికి,

ఈ I.P.No.19/2020 రులో పిటిషనరు పిటిషన్ దాఖలు చేసుకొని, మీకు ఎన్ని సమన్లు పంపినా తీసుకొనందున, శ్రీ కోర్టు వారు పత్రికాప్రకటన ద్వారా తెలుపమన్నందున, మీకు నోటీసు నిమిత్తం **తే.27-01-2025ది.**కి పై కోర్టులో వాయిదా వేయబడి ఉన్నది. ఆదినం **పగలు 10.30.గం॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజర్జై, అక్షేపణలు తెలుపు కొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

ఇట్లు,
జి. కృష్ణ మోహన్,
పిటిషనర్ తరుపు న్యాయవాది, కావలి.

ప్రజా వైద్యులు, జనం మనిషి డాక్టర్ రామ్

ప్రజాశక్తి-కావలి.

డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజా వైద్యులు, జనం మనిషి డాక్టర్ రామ్ జయంతి ముసునూరు జడ్.పి.పి ఉన్నత పాఠశాలలో ఆయన జయంతి ఘనంగా జరిగింది. ఈసభకు అధ్యక్షత వహించిన హెచ్ .ఎం.లావణ్య మాట్లాడుతూ డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి గొప్ప వైద్యుడని, మానవత్వం మూర్తీ భవించిన మనిషి అని తెలిపారు.డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహర రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ నెల్లూరు నగరంలో నడుస్తున్న రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల వ్యవస్థాపకుడని, కావలి పట్టణానికి చెందిన విశ్వోదయ కళాశాలల వ్యవస్థాపకుడు డి.ఆర్.కి స్ఫూర్తి అని,వైద్యుని వద్దకు రోగి కాక రోగి దగ్గరకే వైద్యుడు వెళ్ళాలనేఅభ్యు దయవాది అన్నారు.డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ ప్రజావైద్యుడని, జనం మనిషి అని,ఆయన ఒక అసా ధారణ వ్యక్తి అని,



డాక్టర్ రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఎందరో బేర్ ఫూట్ డాక్టర్లను డాక్టర్ రామ్ తయారుచేశారని, అప్పట్లో ఆయన వేలాది మంది పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన మానవతా సంపన్నుడని,నివాళులుఅర్పించారు. సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ బీడీ కార్మికుల సమ్మె, రిక్షాకార్మికుల సమస్యల గురించి ఉద్యమాలలో స్వయంగా పాల్గొని న్యాయం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలోహెచ్.యం.లావణ్య,చైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాల కొండారెడ్డి,ఉపాధ్యాయులు రఫీ, ప్రసన్నలక్ష్మీ, సత్యవేదం,శివయ్య, రాజేశ్వరి, పద్మజ అంజయ్య, సుధాకరరెడ్డి, ప్రసాద్, రామకృష్ణ, రమణయ్య, రహంతుల్లా, మేరి చంద్రిక, గోవిందమ్మ,కనకలక్ష్మీ, గంగాద ్రరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

చిన్న తప్పిదాలతో భారీ మూల్యం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా భారీ మూల్యం చెల్లించు కో వాల్సి వస్తోందని ఎస్ఐ వీరేంద్ర బాబు పేర్కొన్నారు. జా తీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం తోటపల్లిగూడూరు పోలీస్ స్టేషన్లో ప్రమా దాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ వీరేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి వా హనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవం తు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడప డం వల్ల ప్రమాదాలకు గురై కుటుంబాలు వీధిన పడుతు న్నాయని ఎస్ఐ తెలిపారు. దాంతో వాహనదారులు క్ర మ శిక్షణతో వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలను ని వారించాలని ఆయన చెప్పారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని ఎస్ఐ వీరేంద్ర బాబు సూ చించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణీకుల రవా ణాలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారని, ట్రాఫిక్ నియ మాలు పాటిస్తూ ఆటోలను నడపాలని ఎస్ఐ సూచిం చారు. నిబంధనల మేరకు ఐదుగురికి మించి ఆటోల్లో ఎక్కించవద్దన్నారు. నూతన రవాణా చట్టం మేరకు 18 ఏళ్లలోపు పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని ఎస్ఐ వీ రేంద్ర బాబు తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి వాహ న దారుడు సీట్ బెల్ట్ ధరించి వాహనాన్ని నడపాలన్నారు. స్కూటరిస్టులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ము ఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడరా దని ఎస్ఐ వీరేంద్ర బాబు తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫి క్ ని యమాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజ లకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ సం దర్భంగా ఎస్ఐ వీ రేంద్ర బాబు, పో లీసులు, విద్యార్థులతో భారీ ర్యాలీ ని ర్వహించారు. ర్యాలీలో ప్రజలు, యువకులు పాల్గొన్నా రు.

విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా..

ప్రజాశక్తి-కావలి.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినేట్ కమిటీ ఆమోదముద్ర వేయడం జరిగిందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమన్నారు. వేలాదిమంది తెలుగోళ్ళు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్,ప్లాంట్పునరుజ్జీవి ంపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా సహకారంఅందిస్తుందనితెలిపారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడ ని, నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబుఢిల్లీకివెళ్ళివస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నులఉక్కుఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగాఅప్పుల్లోకూరుకుపోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దష్టి సారించిం దన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. స్టీల్ ప్లాంటు సంక్షోభం నుంచి బయట పడేందుకు నేడుచంద్రబాబుచేసిన కషికిఫలితంగారూ.11,440కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభి నందనీయమన్నారు. 1994 లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే, దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్య వస్థీకరణ జరపకుండా, ప్లాంట్లను అమ్మడానికిప్ర యత్నిం చిందన్నారు. అందుకుఎర్రన్నాయుడునేతత్వం లో టీడీపీ ఎంపీలు చేసిన పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని వాజీపేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎస్ఆర్ కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీ గా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివద్ధి కోసం కన్సల్టెంట్ ను కూడా ఏర్పాటు చేశారన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది, నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను గట్టెక్కించింది చంద్రబాబు అని, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన తెలిపారు.

డయల్ యువర్ డిఎంలో పలు సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి- కావలి.

మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ డియం కార్యక్రమంకు ప్రయాణికుల నుండి విశేష స్పందన వచ్చిందని, పలు సమస్యలను తక్షణమే పరిష్కరించామని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ముసునూరుకు చెందినవెంకట రావు బ్రహ్మంగారి దేవాలయం వద్ద బస్సులు సరిగ్గాఆపకకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నారని ఫిర్యాదు చేయగా, బస్సులు ఖచ్చితంగా ఆపేవిధంగా చర్యలుచెప్పాడుతామన్నారు. సుప్రజ అనే ఉపాధ్యాయురాలు 8.00 గంటలకు కావలి నుండి ఉదయగిరి వెళ్లే బస్సులో స్త్రీలకు కేటాయించిన సీట్లలో పురుషులు ఆక్రమిస్తున్నారని తెలుపగా, స్త్రీలకు కేటాయించిన సీట్లలో స్త్రీలు మాత్రమే కూర్చునే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వివరించారు. చిన్నపవని గ్రామానికి చెందిన వరప్రసాద్, నరేష్,రమేష్ లు తమ గ్రామానికి వచ్చే బస్సును గ్రామంలోని బ్రహ్మంగారి మఠం వరకు పొడిగించినట్లయితేసమీప దళిత కాలనీలకు చెందినప్రయాణి కులకు సౌకర్యవం తంగా ఉంటుం దనిచెప్పగా వెంటనేపొడి గించేందుకు చర్యలు చేపట్టమని డియం శ్రీనివాసులు తెలిపారు. ఇదే విధంగా ప్రతినెలా నిర్వహించే "డయల్ యువర్ డియం"లో తమ సమస్యలు తెలిపి, పరిష్కారం పొందాలని ఆయన ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కష్ణ చైతన్య విద్యార్థులచే సిఐ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జాతీయ రహదారిపై విద్యార్థులు వైయస్సార్ బస్టాండ్ సెంటర్ వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కాలేజీలో చదువుకునే విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తే యువతకు అవగాహన కలుగుతుందన్నారు. యువత సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని ఆయన తెలియజేశారు. వాహన దారులు లైసెన్సు తప్పనిసరిగా తీసుకొని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించి , హెల్మెట్ ధరించి వాహనాలను అతివేగంగా నడపకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలన్నారు. రాష్ డ్రైవింగ్ చేస్తూ త్రిబుల్ డ్రైవింగ్ చేసేవారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష రెడ్డి, పలువురు స్టేషన్ కానిస్టేబుళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి, కలిగిరి

పంటల సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వనరుల కేంద్రం ఏవో శైలజా కుమారి, కలిగిరి మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ బాబు సూచించారు. కలిగిరి మండలం వెలగపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం, రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ సి ఏ ఓ మాట్లాడుతూ శనగ పంటలో వేరు కుళ్ళు రాకుండా ఉండేందుకు ముందుగా ట్రైకోడెర్మా విరిడితో విత్తనశుద్ధి చేయాల్సి ఉందన్నారు. వరిలో వచ్చు తెగుళ్ల గురించి వివరించారు. కార్యక్రమంలో వింజమూరు ఉద్యాన శాఖాధికారి షహీల్, ఏఈఓ సునీల్ కుమార్, విఏఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ పెన్షనర్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆత్మకూరు, అనంతసాగరం, అనుమసముద్రంపేట, మండలాలకు సంబంధించిన పెన్షనర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు పి.శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు రమణయ్య, సంఘంలో చురుకుగా పనిచేస్తున్న రామమూర్తి, కె.మణి ప్రసాద్, ఎస్‌కె.ఖాజా మొహిద్దీన్‌లు సమస్యల ప్రస్తావన పరిష్కారం, లైఫ్ సర్టిఫికెట్, ఇన్‌కమ్ ట్యాక్స్ నూతన, పాత విధానాలు, గురించి వివరించారు. వందన సమర్పణ, జాతీయ గీతంతో సమావేశం ముగిసింది.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అనుముసముద్రంపేట గ్రామంలో పశు వైద్యాధికారి షేక్.అన్సారీ ఆధ్వర్యంలో పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 34మంది రైతులకు గానూ 86 పశువులకు చికిత్స అందించినట్లు, గొర్రెలు, మేకలు, దూడలు, పాడి పశువులకు నట్టల నివారణ మందును తాపించారు. కార్యక్రమంలో ఎఎస్‌పేట సర్పంచ్ భర్త జిలాని భాషా, పశుసంవర్ధక సహాయకులు ఎస్థాని, శేషారెడ్డి, చరణ్, శ్రీకాంత్, దేవకుమార్, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై పర్యవేక్షణ

ప్రజాశక్తి - ఉదయగిరి

జిల్లావ్యాప్తంగా అటవీ సంపద సంరక్షణతో పాటు మొక్కల పెంపకం పైనే ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా అటవీశాఖ అధికారి కదిరి మహబూబ్ బాషా తెలిపారు. మంగళవారం ఉదయగిరి పట్టణంలోని దుర్గం సెంట్రల్ నర్సరీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలో జరుగుతున్న మొక్కల పెంపకం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేంజ్ పరిధిలో నర్సరీలో మొక్కల ఎదుగుదల బాగుందన్నారు. వాటి పరిరక్షణ సిబ్బంది బాధ్యతగా తీసుకొవాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఒ సిబ్బంది పాల్గొన్నారు.

షాపు లైసెన్స్‌దారులకు నోటీసులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్‌లు పొంది ఉన్నవారికి వారు కట్టవలసిన నగదును చెల్లించమంటూ మున్సిపల్ అధికారులు డిమాండ్ నోటీసులు అందించారు. ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌టిసి డిపో నుండి సత్రం సెంటర్ వరకు సుమారు 400మంది ట్రేడ్ లైసెన్స్ పొంది ఉన్నారని నగదు చెల్లింపు కోసం వారికి ఈ నోటీసులు అందిస్తున్నట్లు మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. వీరివెంట మున్సిపల్ సిబ్బంది లాలు, శీను హాజరయ్యారు. డిమాండ్ నోటీస్‌లో ఉన్న నగదును త్వరగా చెల్లించమని తద్వారా ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని షాప్‌ల యజమానులకు సూచించారు.

ప్రజానాట్యమండలి ప్రచార జాతా

ప్రజాశక్తి-కావలి

ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్య మండలి ప్రచార జాతా మంగళవారం కావలికి చేరింది. ఈ జాతాకు కావలి పట్టణ సిపిఎం కమిటీ ఘన స్వాగతం పలికింది. అనంతరం ఉదయగిరి కూడలి సెంటర్లో ఈ జాతాకు నాయకత్వం వహిస్తున్న డి.వై.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఈ ప్రచారజాతా సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 20వ తేదీన నెల్లూరు నగరం ముత్తుకూరు సెంటర్లో ప్రారంభించినట్లు తెలిపారు. అనేక మండలాల పరిధిలో ప్రచారం చేస్తూ మంగళవారం కావలికి చేరిందని జిల్లాలో అన్ని మండలాల పరిధిలో ప్రచారం జరుగుతుందన్నారు. అనంతరం నెల్లూరుకు చేరుకుంటుందని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి ఒకటి, రెండు, మూడు తేదీలలో నెల్లూరు నగరంలో జరుగుతాయని, ఈ మహాసభలు నెల్లూరు నగరంలో జరగడం ప్రజలకు మంచి పరిణామమన్నారు. ఈ మహాసభలు మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య జన్మించిన ఈ జిల్లాలో నెల్లూరు నగరంలో జరగడం శుభ పరిణామమన్నారు. ఈ సభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనపై చర్చ జరుగుతుందని కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఈ సభలలో చర్చిస్తారని రాబోవు రోజులలో ప్రజలు కార్మికుల తరపున పోరాటాలు చేసేందుకు ఈ మహాసభలు నిర్దేశిస్తాయని ముఖ్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదని, వాటిని అమలు చేయకపోగా ట్రూ అప్‌ఛార్జీల పేరుతో కరెంటు ఛార్జీలు రూ.17వేల కోట్లు పెంచి ప్రజలపై భారం మోపిందని ఇది సరైన విధానం కాదన్నారు. గతంలో రాష్ట్రంలో పరిపాలించిన పార్టీ పాడిన పాటే ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని పెంచిన ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని కేంద్రంలో పరిపాలిస్తున్న ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రభుత్వ రంగసంస్థల ప్రయివేటీకరణ చేసేందుకు పరుగులు తీస్తుందన్నారు.

పాటలు పాడుతున్న ప్రజానాట్యమండలి కళాకారులు

దానివల్ల లక్షలమంది కార్మికులు వీధిన పడుతున్నారని అదాని, అంబానీ లాంటి బడా కార్పొరేటర్లకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదాయం దోచి పెడుతున్నాయని ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. నెల్లూరు నగరంలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలకు ప్రజలు అన్ని విధాలుగా తోడ్పాటు సహాయ సహకారాలను అందించి మూడవ తేదీ జరిగే బహిరంగ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, నాయకులు ఎస్.కె.మస్తాన్, టి.మాల్యాద్రి ప్రజానాట్య మండలి కళాకారులు వేణు, మోహన్, గోపి, శంకరయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, రమణయ్య, బాషా, శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుత్తలూరులో...

ప్రజాశక్తి-దుత్తలూరు : సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయలని కోరుతూ జిల్లా జాతా ప్రచార కార్యక్రమం మంగళవారం దుత్తలూరు బస్టాండ్ కూడలిలో నిర్వహించారు. కావలి నుండి ప్రారంభమైన ఈ జాతా ప్రచార కార్యక్రమంలో వింజమూరు నుండి దుత్తలూరు వరకు ర్యాలీలో పాల్గొన్నారు. దుత్తలూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గుజ్జులా మల్లికార్జున, నేలటూరి సింహాద్రి గంగన్న, అన్నయ్య, సిపిఎం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసేందుకు గ్రామాల ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు కళాజాతా నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పర్యటనలో భాగంగా నెల్లూరులో ప్రారంభమై ఉదయగిరిలో రెండోరోజు చేరుకొని మోడీ ప్రభుత్వం వ్యతిరేక విధానంపై పాటల పాడి పట్టణ ప్రజలను చైతన్యవంతులు చేశారు. అనంతరం మండల ప్రజలను అధిక సంఖ్యలో పాల్గొని ఫిబ్రవరి మూడో తేదీ జరిగే మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో ఉదయగిరి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి వెనుకబడిన ప్రాంతానికి శాశ్వత పరిష్కారమైన సీతారాం సాగర్ నిర్మాణం వెలుగొండ రిజర్వాయర్ కు అధిక నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని అందులో అంతర్ భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌ను శరవేగంగా పనులు పూర్తి చేసి నందవరం టు ఉదయగిరి బండగానిపల్లి ఉదయగిరి ఘాట్ రోడ్ నందవరం డబుల్ రోడ్లను పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని చర్చలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య స్వరాజ్ బాబు సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు కళాజాత సభ్యులు రమణ, వేణు, రామ్మోహన్, గోపి, శంకరయ్య, శ్రీకాంత్, రమణయ్య, భాషా, శివయ్య, నాయక్, వెంకటేశ్వర్లు, తదితరులు పేర్కొన్నారు.

పలుచోట్ల రోడ్డు భద్రతా వారోత్సవాలు

ఆత్మకూరులో మాట్లాడుతున్న సిఐ గంగాధర్

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని వారి జీవితాలకు భరోసా ఉంటుందని ఆత్మకూరు సిఐ గంగాధర్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు జరుగుతున్న క్రమంలో ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు వాహన చట్టాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఐ గంగాధర్, ఎస్ఐ జిలాని వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వాహన చట్టం లోబడి జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవని మీ ప్రాణాలు మీ చేతుల్లోనే ఉన్నాయి అంటూ వాహనదారులకు సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రమాదానికి గురైన వారిని హాస్పిటల్‌కు తరలించాలని తెలిపారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన వాహన చట్టంలో వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత అంశాలకు సంబంధించిన క్రెడ్ సంస్థ నిర్వాహకులు శ్రీహరి అందించిన కరపత్రాలను సిఐ గంగాధర్ ఆవిష్కరించి ఆటో డ్రైవర్లకు పంచారు. అలాగే ద్విచక్ర వాహదారులకు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరిస్తూ హెల్మెట్ ధరించకపోతే కేసు నమోదు చేస్తామని తెలుపుతూ కరపత్రాలను అందించారు. మున్సిపల్ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ఆటోలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ వాగాల శ్రీహరి, పయ్యావుల రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : వాహనం నడిపేటప్పుడు ఎంతో మంది సరైన అవగాహన లేక, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం ఇలాంటి మరెన్నో అవగాహన లోపాలతో రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి అలాగే మంచానికి పరిమితమై వారి కుటుంబ జీవనశైలి భారమై ఏమి చేయాలో అర్థంకాక ఎటూ తోచని స్థితిలో ఉన్న కుటుంబాలు మరెన్నో ఉన్నాయని ఎస్సై పి ఆదిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా దుత్తలూరు మండల ఆధ్వర్యంలో మంగళవారం మోడల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో పెద్దఎత్తున వాక్ దాన్, మానవహారం నిర్వహించి వేగం కన్నా ప్రాణం మిన్న హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అంటూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు.

ఎఎస్‌పేటలో,...

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సైదులు వారి ఆధ్వర్యంలో 59వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మహెూత్సవాల సందర్భంగా స్థానిక ఠాగూర్ స్కూల్ నుండి నగరాఖాన సెంటర్ వరకు స్కూలు పిల్లలతో, ఆటో వారితో భారీ ర్యాలీ నిర్వహించి, నగరాఖాన సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్‌ల మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలియజేశారు. అదేవిధంగా కారు నడిపేవారు కచ్చితంగా సీటు బెల్టు ధరించాలని, మద్యం తాగి డ్రైవ్ చేయకూడదని అలా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఠాగూర్‌స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామి రెడ్డి, కరస్పాండెంట్ సిహెచ్ రమణారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : రహదారి భద్రత మాసోత్సవాలో భాగంగా ఎస్ఐ శీనయ్య ప్రభుత్వ కళాశాల హెచ్ఎం విద్యార్థులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో పాటు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని మరణల శాతం తగ్గాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ లు వాడలన్నారు.

మున్సిపల్ కార్మికుల పోరాటాలు సాధించిన విజయాలు

కార్పొరేషన్ ఎదుట నిరసన ధర్నా చేపడుతున్న మున్సిపల్ కార్మికులు (ఫైల్)

కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలు (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ రూ.6వేలు ప్రభుత్వం జీతంతో కలిపి ఇచ్చేవారు. తరువాత 2022 సంవత్సరం జనవరి నుండి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర బడ్జెట్ లేదనందువల్ల హెల్త్ అలవెన్స్ రూ.6వేలు ప్రభుత్వం అందజేయలేకపోయింది. దాదాపు నాలుగు నెలల పాటు వివిధరూపాల్లో ఆందోళనలు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ 2022 జూలై 11 నుండి దాదాపు 5రోజులు సమ్మె నిర్వహించారు. నెల్లూరు కార్పొరేషన్, కావలి, ఆత్మకూరు, కందుకూరు మున్సిపాలిటీలలో వివిధ రూపాలలో ఆందోళన చేశారు. ప్రభుత్వం దిగివచ్చి హెల్త్ అలవెన్స్ యథావిధిగా కొనసాగించడంతోపాటు, ఆరు నెలల బకాయిలు విడుదల చేశారు. దానివల్ల ఒక్కో కార్మికుడికి రూ.36 వేల హెల్త్ అలవెన్స్ బకాయిలు ఇచ్చారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ బకాయిలు కార్మికుల ఖాతాలో జమ చేయాలని, రిటైర్మెంట్ బెనెఫిట్స్ కల్పించి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చట్టబద్ధంగా ఇవ్వాల్సిన సెలవులు అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగింది.

ప్రధానంగా నెల్లూరు కార్పొరేషన్‌లో దాదాపు నెలరోజుల పాటు దశల వారీగా ఉద్యమాలు చేసి నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్‌తో రాత పూర్వకంగా హామీ ఇచ్చి, అమలు చేసే విధంగా జిఒలు ఇచ్చారు. ఫేస్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు మాదిరిగానే, మున్సిపల్ కార్మికులు కూడా సొంతంగా డబ్బులు పెట్టి స్మార్ట్ ఫోన్లు తీసుకుని, యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, ముఖ హాజరు వేసుకోవాలని లేదంటే జీతంలో కోత పెడతాము, ఉద్యోగాల నుండి తొలగిస్తామని చెప్పడంతో.. నిరసనగా పెద్దఎత్తున ఆందోళన చేసి విజయం సాధించుకున్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని దశలవారీ ఆందోళనలు జిల్లావ్యాప్తంగా ఈ డిమాండ్స్ సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. కార్పొరేషన్ మున్సిపల్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి, భారీ ర్యాలీలు నిర్వహించారు. దాదాపు 5 నెలల పాటు వివిధ రూపాల్లో ఆందోళన చేసిన రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి పోలీసు కేసులు పెట్టి నిర్బంధకాండ కొనసాగించింది. నవంబర్ 25, 2023న నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించగా, పోలీసులు అడ్డుకొని లాఠీచార్జ్ చేసి, అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 25 మందిపై పోలీస్ కేసులు పెట్టారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

డిసెంబర్ 26, 2023 నుండి జరిగిన నిరవధిక సమ్మె

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్స్ తో డిసెంబర్ 26 నుండి జనవరి 10, 2024 వరకు 16 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్, ఆత్మకూరు, కావలి, కందుకూరు మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, అధికారులు ఈ సమ్మెను విచ్ఛిన్నం చేసే దానికి పెద్దఎత్తున పోలీసులను ప్రయోగించారు. కార్మికులు పోలీసు నిర్బంధ ఖండను లెక్కచేయకుండా, వీరోచితంగా పోరాడారు. అధికారులు పోటీ కార్మికులను పెట్టి రాత్రి సమయాల్లో వారితో పని చేయించి సమ్మెను విచ్ఛిన్నం చేసే దానికి ప్రయత్నం చేయగా, మహిళా కార్మికులు సైతం రాత్రి సమయాల్లో కూడా దళాలుగా ఏర్పడి, గస్తీ నిర్వహించి పోటీ కార్మికులను అడ్డుకోవడం జరిగింది. సమ్మెలో పాల్గొంటే విధులు నుండి తొలగిస్తామని, నోటీసులు ఇవ్వగా వాటిని దగ్ధం చేసి, పోలీసు కేసులకు సైతం భయపడకుండా సమ్మెను జయప్రదంగా నిర్వహించారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపింది. ఈ పోరాటం సందర్భంగా కొన్ని జిఒలు సాధించుకొని మరికొన్ని డిమాండ్స్‌పైన కమిటీలు వేయడం జరిగింది.

సాధించిన విజయాలు

1. పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ రూ.6వేలు జీతంలో కలిపి రూ.21 వేలు చేశారు.
2. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, డ్రైవర్స్, మలేరియా కార్మికులకు రూ.18 వేలుగా ఉన్న జీతాన్ని రూ.24,500 చేశారు.
3. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా సాధించుకోవడం జరిగింది.
4. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డు, సెమీ స్కిల్డ్ జీతాలు ఇచ్చే విధంగా 9 మంది ఐఎఎస్ ఆఫీసర్స్ తో కమిటీ వేయడం జరిగింది.

బ్రిడ్జిపై నీటిని తొలగించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట గ్రామంలో సాయిబాబా గుడి దగ్గర ఉన్న వడిశ వాగు బ్రిడ్జిపై చందలూరుపాడు గ్రామానికి మంచినీటి కోసం వేసిన పైపులు లీకేజీ జరిగి, నీళ్ల నిలబడి, బ్రిడ్జిపై పెద్ద మడగు ఏర్పడి ఉందని, ఆ నీటిని తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్, గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మట్టి కుప్పలు, నీటి నిల్వ ఏర్పడి ఉందని, ఆర్‌అండ్‌బి అధికారులకు కూడా తెలియజేశామన్నారు. వారు మట్టిని మాత్రమే తొలగించారని, పైపుల లీకేజీకి మరమ్మతులు చేయలేదని తెలిపారు. అదే విషయాన్ని సంబంధిత ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎఫ్ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా, రెండు రోజుల్లో కొత్త పైపులు తెచ్చి మరమ్మతులు చేస్తామని తెలియజేశారన్నారు.

అనధికారిక లేఅవుట్లకు విద్యుత్ శాఖ నోటీసులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 10 అనధికార లేఅవుట్లకు నెల్లూరు నుడా వైస్‌చైర్మన్ సూర్యతేజ ఆదేశాల మేరకు విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుకు నోటిసు అందించినట్లు విద్యుత్ శాఖ డిఇ ఐ.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 10 లేఅవుట్లకు సంబంధించిన అనుమతి పత్రాలను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. గడువులోగా అనుమతి పత్రాలు సమర్పించకపోతే వాటిని అనధికారిక లేఅవుట్లుగా గుర్తించి వాటికి ఉన్న విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తామని తెలిపారు. విద్యుత్ శాఖతో పాటు మున్సిపల్ అధికారులకు కూడా ఇదే విషయమై నుడా నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

పంటకోతపై ప్రయోగం

ప్రజాశక్తి వరికుంటపాడు

మండలంలోని నారసింహపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రవికుమార్, సిబ్బంది పలు పంట పొలాలను సందర్శించి పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను వివరించడం వివరించారు. అనంతరం పంటల బీమా పథకంలో అతి ముఖ్యమైన మినుము పంటకోత ప్రయోగాలను సిబ్బందితో కలిసి నిర్వహించి పంట దిగుబడి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కూండ్ల చంద్రశేఖర్, పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ పద్మావతి

బాలికల వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో కిశోరి బాలికల వికాసంపై మంగళవారం మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కౌమార దశలో వచ్చే మార్పులు రుతుస్రావం, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యం, ఆహారం, నాణ్యమైన విద్య, లింగ వివక్షత, లైంగిక వేధింపుల రక్షణ తదితర అంశాలపై ఆమె వివరించారు. అనంతరం సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికారత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూత ఇద్దామన్నారు. బాల్య వివాహాలను అరికట్టుట, అక్రమ రవాణా నుండి రక్షణ పొందడానికి ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందించుకోవడం, సమాజంలో గుర్తింపు పొందడానికి తగిన నైపుణ్యం ఉపాధి కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిహెచ్ఒ జ్యశ్రుత, రాధ, అంగన్‌వాడీ టీచర్లు, వెల్ఫర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎం, ఎస్‌జిఎం, ఎస్‌కెఎస్ పాల్గొన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి

మాట్లాడుతున్న పిడి గంగా భవాని

జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వీడి ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా డ్వామా పిడి గంగాభవాని హెచ్చరించారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో నియోజకవర్గస్థాయి 8 మండలాల ఉపాధి హామీ సిబ్బందితో మంగళవారం ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై మండల వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ పనులు పూర్తయ్యాయని నేటి నుండి సిబ్బంది పంచాయతీ వారీగా గ్రామంలో పర్యటించి అడిగిన ప్రతి ఒక్కరికీ పనులను కల్పించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు గుర్తించి కూలీలకు పని కల్పించాలని ఎవరైనా నిర్లక్ష్య ధోరణితో పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఉన్న లక్ష్యాలను పూర్తిచేసుకుని నూతనంగా వస్తున్న పనులను ఫిబ్రవరి నెలలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపిడి గాయత్రి దేవి, నియోజకవర్గం ఎపిఒలు, టిఎలు, ఇసిలు, తదితరులు పాల్గొన్నారు.

23న 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఆర్‌టిసి డిపోలో 23వ తేదీన డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కరిమున్నిసా మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఆర్‌టిసి అధికారుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఆత్మకూరు ప్రాంత ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సూచనలు, సలహాలు, ఫిర్యాదులను ఫోన్ 9959225645 నెంబర్‌ను సంప్రదించి తెలియజేయాలని కోరారు.

మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-అల్లూరు

సింగపేట గ్రామంలోని సచివాలయ ఆవరణంలో ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో నారాయణ మెడికల్ కాలేజీ వారి సౌజన్యంతో మంగళవారం టిడిపి నాయకుడు బండి అమర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్ రెడ్డి మాట్లాడుతూ కావలి ఎంఎల్ఎ దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి వైద్య సహకారంతో ఆయన సూచనల మేరకు సింగపేట గ్రామంలో షుగర్ బిపి ఇసిజి ఉచిత పరీక్షలు చేసి, అవసరమైన వారికి కంటి పరీక్షలు సర్జరీలు నారాయణ హాస్పిటల్ ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు సింగపేట గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనంద కరంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, అరగల రమణయ్య, నారాయణ హాస్పటల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా..

- ఒకరి మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని మాసాయిపేట మలుపు వద్ద ద్విచక్ర వాహనం బోల్తా కొట్టడంతో ఒకరు మతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఎస్వి చింతల గ్రామానికి చెందిన గోగుల రత్తయ్య, మంచాల వెంగయ్య ద్విచక్ర వాహనంపై ఉదయగిరికి వస్తుండగా మార్గమధ్యంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఇరువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా గోగుల రత్తయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య కోసం నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో రత్తయ్య మృతి చెందారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పరిశీలించి వివరాలు సేకరించారు.

ఉచితంగా ఆపరేషన్లు

ప్రజాశక్తి-బిట్రగుంట

విశ్వనాథరావుపేట గ్రామంలోని అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ బాల శైలజ ఆధ్వర్యంలో డిసెంబర్ 29న గ్రహణం మొర్రి ఉన్న వారిని ప్రముఖ డాక్టర్లు ఉచితంగా పరీక్షించారు. గ్రహణం మొర్రి ఉన్నవారిలో ఆపరేషన్లకు ఎంపికైన వారిని జనవరి 1వ తేదీ నుండి 20 వరకు విజయవాడ గన్నవరం చెందిన డాక్టర్ పెన్మమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో ఫ్యూచర్ ఆఫ్ స్మైల్స్ మిషన్ వారి సహకారంతో ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ ఉమెన్స్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ బాలశైలజ మాట్లాడుతూ అక్షయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బోగోలు మండలం మండలంలో గ్రహణం మొర్రి ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించిన విజయవాడ, గన్నవరం చెందిన పెన్మమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గుడినరవ గండిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీటక శాస్త్రవేత్త సురేఖాదేవి పాల్గొని మొక్కజొన్న పొలాలను సందర్శించి కత్తెర పురుగు నివారణ ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు స్పష్టంగా తెలిపారు. రైతులు కత్తెర పురుగును సరైన సమయంలో అదుపులో ఉంచాలని దాని నివారణకు 80 గ్రామ్స్ ఏమమెక్టిన్ బెంజాయేట్ లేదా స్పైనో సాండ్ 45శాతం ఎస్సి 60 ఎం.ఎల్. ఎకరానికి సుడులు లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలని సూచించారు. అవసరాన్ని బట్టి రెండు నుండి మూడుసార్లు మందును పిచికారి చేయాలని కోరారు. పంట చుట్టూ నాలుగు వరసలు నేపియర్ గడ్డిని ఎరపంటగాను ఎకరానికి ఐదు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సలహా ఇచ్చారు. అనంతరం వరి పొలాలను సందర్శించి ఎరువుల యాజ మాన్యాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమం లో పొదలకూరు ఏఆర్ ఎస్ లక్ష్మీ మాధవి, జిల్లా ఎడిఎ డిఆర్సి, మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : మండల కేంద్రమైన నందిపాడు, వెంకటం పేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం అగ్రికల్చర్ ఎ.ఒ ఎం వెంకటసుబ్బారెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో వరి పంటను పరిశీలించారు. అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ వరి పంటలో ఆకు చుట్టు పురుగు, కాండం తొలుచు పురుగును గుర్తించి నివారణకు గాను కార్బ్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 75 ఎస్సి పురుగు మందు ను ఒక ఎకరానికి 200 గ్రాములు చొప్పున పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పంట వేసిన ప్రతి రైతు ఈ పంట ఈ క్రాప్, ఈ కెవైసి తప్పనిసరిగా చేయించు కోవాలని తెలిపారు. అదేవిధంగా హార్టికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ పండ్ల తోటలు వేసుకున్న రైతులకు సన్న, చిన్న కారు రైతులకు డ్రిప్ 90శాతం రాయితీపై ఇస్తామన్నారు. అదేవిధంగా కమ్మవారిపాలెం పిఎసిఎస్ పరిధిలో నాలుగు ఎంపిఎఫ్సి గోదాములు అద్దెకు ఇవ్వబడును కాబట్టి రైతులు పొగాకు, వరి, శనగ పంట వేసుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన రైతులు కమ్మవారిపాలెం పాక్స్ పర్సనల్ ఇన్ఛార్జి పి.శ్రీనివాసులు రెడ్డి, కమ్మవారిపాలెం పిఎసిఎస్ సిఇఒ లోకనాథ్ రెడ్డిని సంప్రదించాలని తెలిపారు. మండల వ్యవసాయ ఉదయగిరి హార్టికల్చర్ ఆఫీసర్ ఒ.జయశ్రీ, ఎఇఒ బంగారం, సుధీర్ కుమార్, వెంకటంపేట విఎఎ సురేఖ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి పాల్గొని గ్రామంలో సాగు చేస్తున్న వరి పైరును పరిశీలించారు. మరో నెలరోజులలో కోతకు వచ్చే పైరులో ఎక్కువగా దోమ గమనించామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ నివారించేందుకు బుప్రోఫేజిన్ మందును పిచికారి పొలంలో స్ప్రే చేయాలన్నారు. దానివల్ల దోమ నివారించవచ్చని వారు తెలిపారు. ప్రభుత్వం నుంచి రైతులకు కనీస మద్దతు ధరను చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో ఎడిఎలు నరసోజి, శేషగిరి, నాగరాజు, మండల వ్యవసాయాధికారి ఎస్కె రహీం, విఎఎలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడి రమేష్నాయక్

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం నిర్వహించిన పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు. మండలంలోని అశ్వినిపురం గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ఎడి జయచంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం, గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన గోకులాల పశు గ్రాస ఉత్పత్తి కార్యక్రమాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఎల్ డిఎ ఇఒ డాక్టర్ శ్రీనివాసరావు, డివిజన్ ఎడి డాక్టర్ రసూల్, వెటర్నరీ అధికారి డాక్టర్ కృష్ణయాదవ్, పశు సంవర్ధక సహాయకులు ఎ.శివ, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు సాగులో నారీమణులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మెట్ట ప్రాంతాలలో ప్రధానమైన వాణిజ్య పంట పొగాకు సాగులో మహిళలే ప్రధానం. పొలంలో పొగాకు మొక్క నాటినప్పటి నుండి పొగాకును వేలం కేంద్రాలకు తరలించేంత వరకు మహిళలే ప్రధాన భూమిక పోషిస్తారు. మహిళలందరూ పనిచేస్తూ తమ కుటుంబాల మెరుగైన జీవన విధానాలకు తోడ్పడుతున్నారు. పొగాకు సాగులో వేలమంది మహిళలు మమేకమవుతున్నారు. మూడు నెలల పాటు గ్రేడింగ్, రోజుకు రూ.300 సంపాదన ఆర్జిస్తున్నారు.

మెట్ట ప్రాంతాలలో వర్షాధారం పంటగా పొగాకు సాగులో మహిళలదే పైచేయి. మొక్క నాటిన నుండి ఆకు రెలుపు, గ్రేడింగ్, బేళ్ల తయారీ వరకు మహిళలు ప్రాధాన్యత ఎక్కువ. అన్ని రంగాలతో పాటు వాణిజ్య పంటల సాగులో తామేమీ తీసిపోమంటున్నారు. పంట సాగులోనే కాక కుటుంబ పోషణలో భాగస్వాములుగా ఉన్నారు. జిల్లాలో దాదాపు అధికశాతం మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. డిసిపల్లి, కలిగిరి వేలం కేంద్రాలలో 75,630.07 ఎకరాలలో పొగాకు సాగు చేశారు. ఈ రెండు వేలు కేంద్రాలలో 10.19 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా 6.40 మిలియన్ కిలోలకు పొగాకు ఉత్పత్తి అయినట్లు అంచనా. ఇప్పటికే వేలం కేంద్రాల్లో పొగాకు విక్రయాలు జరిగాయి.

6నెలలు వేలమంది మహిళల కష్టం..

పొగాకు సాగుపై వేల కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. పొగాకు పనులు దాదాపుగా ఆరు నెలలు ఉంటాయి. ప్రతియేటా అక్టోబర్లో పొగాకు నారు పోసి నవంబర్ మాసంలో నాటు వేస్తారు. మూడు నెలల పాటు పంటసాగు ఉంటుంది. ఏపుగా పెరిగిన మొక్క అడుగు భాగము నుంచి ఆకు రెల్పుతారు. రెల్చిన ఆకును పొగాకు బ్యారెన్ల కర్ర అల్లి బ్యారెన్లో పేర్చి, వారంరోజుల పాటు బ్యారెన్లో సరిపడా ఉష్ణోగ్రతతో క్యూరింగ్ చేస్తారు. క్యూరింగ్ అయిన కర్రను ప్రత్యేక ర్యాక్లలో ఉంచి వేకువజామున కర్రనుంచి ఆకులు వేరుచేసి కట్టలు కడతారు. కట్టలను మండేలుగా పెట్టి కొన్ని రోజుల తర్వాత గ్రేడింగ్ చేస్తారు. ఆకు నాణ్యతను బట్టి మొదటి గ్రేడ్ ఎఫ్1, ఎఫ్2 ఇలా అయిదు రకాలుగా గ్రేడింగ్ చేసి150 కిలోలు ఉండేవిధంగా బేళ్లు తయారు చేసి వేలం కేంద్రానికి తరలిస్తారు. ఈ పని ఆరు నెలల పాటు సాగుతుంది. ఈ పనిలో మహిళే కీలకంగా వ్యవహరిస్తున్నారు. పొగాకు నాటిన తర్వాత అంతర సేద్యం వరకే పురుషులు మిగిలిన పనులు అన్నింటిలో మహిళలదే పైచేయి.

కావలి కాలువ పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

కావలి కాలువ, ఎస్వీపిఎం కాలువ చివరి వరకు నీరు అందడం లేదనే రైతుల వినతికి ఎంఎల్ఎ దగుమాటి.కృష్ణారెడ్డి సూచనలతో కావలి కాలువ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కండ్లగుంట.మధుబాబు నాయుడు నీటి సంఘం అధ్యక్షులు రైతులతో కలసి ఎస్విపిఎం కాలువ, దామావరం మైనర్ కాలువ, చామధల మైనర్ కాలువకు వచ్చే నీటిని మంగళవారం పరిశీలన చేశారు. ఎస్విపిఎం కు వచ్చు కావలి కాలువకు వచ్చే నీటిని 29.3 కిలోమీటర్ వద్ద చూసి కావలి కాలువకు వచ్చు నీటిని సంగం దగ్గర పెంచే విధంగా చేయాలని ఎంఎల్ఎకు తెలియజేశారు. ఎంఎల్ఎ, అధికారులు ఎస్ఇతో మాట్లాడి నీటిని పెంచాలని కోరారు. ఈ సందర్భంగా కావలి కాలువ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ మధుబాబు మాట్లాడుతూ ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి సూచనలతో చివరి ఆయకట్టుకు వరకు ఎక్కడ నీటి కొరత లేకుండా పంట కాల పరిమితి వరకు కాలువలపై తమ కమిటీ అంతాతిరిగి నీటి నిర్వహణలో లోపాలు లేకుండా చేస్తామని తెలిపారు. దామవారం కాలువ చివరకు నీరు వెళ్లడం లేదని అడ్డంకులు ఉన్నాయన్నారు. ఎంఎల్ఎకు తెలిపిన వెంటనే కావలి కాలువ ఎఇ సోమశిల ఎస్ఇ తెలిపి వెను వెంటనే ఎమర్జెన్సీగా నీటి అడ్డంకులు తొలగించేందుకు రూ.2 లక్షలు శాంక్షన్ ఇప్పించి చివరి ఆయకట్టు అయిన దామవరం, నారాయణపురం రైతులుకే ఆ పని అప్పజెప్పి ఈ ఎక్స్ 110 ప్రోక్లైన్తో పని ప్రారంభించారు. ఎంఎల్ఎ సూచనలతో పంటలుకు ఎక్కడ నీటి సమస్య లేకుండా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్విపిఎం-1 అధ్యక్షుడు యర్రాం.వెంకటేశ్వర్లురెడ్డి 2, అధ్యక్షుడు యాస్నబత్తిన.రమణయ్య దామవరం కాలువ ఉపాధ్యక్షుడు కప్పర.రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, రైతు నాయకులు ఇతా మహేశ్వర, మారుబోయిన గోపాలు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, పులి.మాధవ, కొండ బిట్రగుంట రాయి.చిన్న, శ్రీహరి, వేణు రైతులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, మోపాడు గ్రామ నివాసి **అత్తంటి వినోద్ కుమార్**, తండ్రి సుబ్బారావు కు చెందిన సర్టిఫికెట్లు పోయినవి. డిగ్రీ మరియు బిటెక్ ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు కన్సాలిడేటెడ్ మార్క్స్ మెమో (CMM) లు కూడా పోయినవి. ఏలూరు సి.ఆర్.రెడ్డి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సర్టిఫికెట్లు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా జారీ చేయబడిన సర్టిఫికెట్లు మోపాడు గ్రామం నుండి కందుకూరు కు బైక్ మీద వస్తుండగా పోయినవి. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
అత్తంటి వినోద్ కుమార్, తండ్రి సుబ్బారావు,
మోపాడు గ్రామం కందుకూరు (మం)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్ నెంబర్: **770226297**

ఎరువుల యాజమాన్యం తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు: వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్యం పాటించాలని మండల వ్యవసాయాధికారిణి ఉందిరావతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ఎరువుల మోతాదులు పూర్తయిన రైతులు ప్రస్తుతం ఎటువంటి ఎరువులు వాడవలసిన అవసరం లేదన్నారు. ఇంకా 1.2 మోతాదులో ఎరువులు వేయవలసిన రైతులు తప్పకుండా యూరియా పొటాషను అంతకుముందు వేసిన మోతాడులో లేక గట్టి ప్రస్తుతం వేసుకోవాలన్నారు. పోటాకు దశలో అగ్గి తెగులు, మెడవిరుపు, వుచ్చపురుగు వంటి తెగులు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా పొటాద్ను వాడబోవాలన్నారు. దోమ ఉదతి తక్కువగా ఉన్న సమయంలో వేప నూనెను పిచికారి చేసుకోవాలన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలం మోడేగుంట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం పశు ఆరోగ్య శిబిరాలను వేగూరు వశు వైద్యులు డాక్టర్ షబానా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా పలు పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోడేగుంట గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.కార్యక్రమంలో మోడేగుంట గ్రామ పరిధిలోని పాడి రైతులు, పశు సహాయకులు ఉన్నారు.

మా దగ్గర ఆధారాలు ఉన్నాయ్..

ప్రజాశక్తి-కొడవలూరు

గత వైసిపి ప్రభుత్వ పాలనలో కొడవలూరు మండలంలో జరిగిన అవినీతి మాఫియాలకు సంబంధించి అన్ని ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని దమ్ము ధైర్యం ఉంటే వైసిపి నాయకులు చర్చకు రావాలని కొడవలూరు మండల టిడిపి నాయకులు సవాల్ చేశారు. వారు మంగళవారం నాడు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మంది పార్టీ ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాస గహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నార్త్ రాజుపాలెం గ్రామపంచాయతీ లోని సర్వే నెంబరు 526 లో 72 సెంట్లు గ్రామ కంఠం భూమినీ, సర్వే నెంబర్ 5 లో ఉన్న పీడబ్ల్యూ భూమిని, 453 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని వైసీపీ నాయకులు ఆక్రమించుకొని లక్షల రూపాయలు పొందుతున్నట్లు వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కరకటి .మల్లికార్జున, మండల టిడిపి నాయకులు నాసిన ప్రసాదు , జొన్న .శివకుమార్, చెక్క. మదన్, గరికిపాటి .రాజా, తోర. ప్రవీణ్, కేతి .వెంకటరమణారెడ్డి, రవి రెడ్డి, నాప .వెంకటేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసి ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పలు రకాల రోగాలు ప్రజలకు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గుతో పాటు జ్వరాలు కూడా సోకే అవకాశం ఉందన్నారు. జ్వరాల కారణంగా కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు రావడం జరుగుతుందన్నారు. ఆయుర్వేదంలో మంచి రోగనిరోధక శక్తిని పెంచే మందులు ఉన్నాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

లక్కీడిప్ ద్వారా బహుమతులు

లక్ష్మీ డిప్ అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి

ప్రయాణికులను ఆకర్షించడానికి ఎపిఎస్ ఆర్టీసీ, కావలి డిపో వారు ప్రారంభించిన పథకం విజయవంతంగా కొనసాగుతుందని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ సహ కారంతో ప్రారంభించిన ఈ పథకం ప్రకారం బస్సులో ఒక పెట్టెను ఏర్పాటు చేస్తారు. బస్సులో ప్రయాణించినవారు తమ టికెట్ వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్ రాసి పెట్టెలో వేయాలి. నెలకు ఒకసారి లక్కీడిప్ ద్వారా రూట్ కు ఒక్కరిని ప్రయాణికులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేస్తారు. మంగళవారం లక్కీ డిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి వారికి విలువైన చీరలు అందజేశారు. పెద్దపవని – లింగ సముద్రం రూటులో కావలి పట్టణానికిచెందిన జి.శ్రీనివాసులు , కొమ్మి – కొండాపురం రూటులో ఎర్రబల్లి గ్రామానికి చెందిన ఎస్కె రఫీ, అల్లూరు రూటులో కావలికి చెందిన డి వీరాంజనేయులు బహుమతులు అందుకున్నారు. బహుమతులను డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ కమర్షియల్) ఎస్కె షమీమ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డిపోమేనేజర్, రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పథకాన్ని అల్లూరు, కొండాపురం, లింగసముద్రం రూట్ల లోనిబస్సులకుపరిమితంచేశామని అన్నారు. ఆయా రూట్ల ప్రజలు ప్రమాదభరితమైనఅక్రమవాహనా లలో కాక సురక్షితమైన, సౌకర్య వంతమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని ,ఆకర్షణీయమైన బహుమతులు పొందాలని కోరారు. ఈ పథకానికి ఆర్థిక సహకారం అందిస్తున్న డాక్టర్ మంచికంటి రామస్వామికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పనా రెడ్డి, ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఎం. రామకృష్ణ, బస్టేషన్ మేనేజర్ ఎం. రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఏడిసి పి.మోహన్ రావు పాల్గొన్నారు.

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సభలు జయప్రదం చేయండి.

ప్రజాశక్తి -ఉలవపాడు

ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 10వ తేదీన ప్రారంభమైన ప్రచార జీవు జాత మంగళవారం ఉదయం 11 గంటలకు ఉలవపాడు చెందింది. ఉలవపాడు ఆటో స్టాండ్ వద్ద సిపిఎం సిఐటియు నాయకులు జాతకు స్వాగతంపల్లి గారు ఉలవపాడు సిపిఎం ప్రచార జాతరను ఉద్దేశించి సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కార్పొరేటర్ సంస్థలు వ్యక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు కార్మికుల సంవత్సరం పైగా పోరాడుతుంటే కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. కనీసం మద్దతు ద్వారా చట్టం అమలు చేసి రైతాంగాన్ని ఆదుకుంటామని ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు వ్యవసాయ కూలీలకు ఆసరాగా ఉపాధి హామీ చట్టానికి ప్రతి ఏటా నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు మెగా డి.ఎస్.పి వేస్తామని ఎస్సీ వర్గీకరణను అడ్డం పెట్టిఆపిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదు అన్నారు. పైగా పాలకులు సర్ చార్జీల పేరుతో కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. కార్పొరేట్ కు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు వేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర మహాసభలలో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ఎలాంటి ఉద్యమాలు చేయాలో కార్యచరణ రూపొందిస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3న నెల్లూరు జిల్లాలో జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ జాతాలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ మాట్లాడారు. ఈ జాత కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు చీమటా శ్రీనివాసులు, డి. కోటేశ్వరరావు, పందిళ్ళ. సుబ్బారావు, నెల్లూరు శీను, వేణు, శ్రీకాంత్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడుకు చేరిన జాతా

ఎరువుల వాడకంపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ బిట్-1,2 గ్రామాలలోని ఆర్.ఎస్.కె మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. మండల వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏ. రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు రసాయన ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. యూరియా దఫాల వారీగా మూడు నుంచి నాలుగు సార్లు వేయాలని సూచించారు. బురద పదునులో వేయాలని తెలిపారు. అధిక యూరియా వాడకం వలన తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. దోమపోటు వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. సామూహిక ఎలువలు నివారణపై రైతులకు వివరించి రైతులకు బ్రోమోడయోలిన్ ఎలుకల మందును పంపిణీ చేశారు. వరి పొలాలను సందర్శించి జింక్ లోపము దోమపోటు పై రైతులకు అవగాహన కల్పించారు. జింకులోప సవరణకు రెండు గ్రాముల జింకు లీటరు నీటిలో కలిపి పొలంలో పిచికారి చేయాలని సూచించారు. దోమపోటు రాకుండా నత్రజని ఎరువుల వినియోగం తగ్గించాలని తెలిపారు. పొలం గట్లపై గడ్డిని కోసివేయాలని, కలుపును పీకి వేయాలని, మురుగునీరు తీసివేసి మరలా పొలంలో నీరు పెట్టాలని రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుమంత్, ఏఈఓ ప్రసన్న, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు మండలంలోని కొడవలూరు, గుండాలమ్మ పాలెం, నార్త్ రాజపాలెం గ్రామాల్లో మంగళవారం నాడు వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరిలో ఎలుకుల నివారణకు సంబంధించి బ్రోమో డైలీన్ ఉచితంగా పంపిణీ చేశారు. రైతులందరూ ఒకేసారి పొలాల్లో ఒకేరోజు ఎలుకల మందును ఉపయోగించుకోవాలని తద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు అని ఆమె సూచించారు. పంట నమోదు చేసుకోవాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసా సిబ్బంది కె .విష్ణుప్రియ, జి .కవిత, డి. శ్రీ శివ జ్ఞాన రైతు, మాజీ సర్పంచి, టిడిపి మండల కన్వీనర్ కోటంరెడ్డి. అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ల పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు పథకా నియమాలు సక్రమంగా పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు దీన్ని దష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్లు. కార్ నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ముఖ్యంగా రహదారిలో ప్రయాణించే సమయంలో అత్యవసర సర్వీసు గల వాహనాలకు తప్పనిసరిగా దారి ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఈ ర్యాలీ కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. సందర్భంగా కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సందీప్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్లు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

22న అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికలకు గానూ తప్పనిసరిగా ప్రతి పంచాయతీలో గ్రామ సభలను ఏర్పాటు చేసి గ్రామానికి సంబంధించిన అభివద్ధి ప్రణాళికలను ఈ నెల 30వ తేదీ లోగా ఆన్లైన్లో నమోదు చేసేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దష్టి సారించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో అభివద్ధికి సంబందించిన ప్రణాళికలను రూపొందించి వాటికి గ్రామ సభ ఆమోదం తీసుకుని వాటిని యాప్లో నమోదు చేయాలన్నారు. ఈ విషయంలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్టీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

. ప్రజా విజ్ఞప్తుల పరిష్కారవేదిక ను ఉపయోగించుకోండి

ప్రజాశక్తి - కావలి: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలను ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికను కావలి డివిజన్ ప్రజలుఉప యోగించుకుని పరిష్కారాలు పొందాల్సిందిగా కావలి ఆర్.డి.ఓ. ఎం. సన్నీ వంశీ కష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.మీ, మీ సమస్యలను ప్రతిసోమవారం మండల, డివిజన్ కేంద్రాలలో జరుగుతున్న"ప్రజా విజ్ఞప్తుల పరిష్కారవేదికల ద్వారా, అక్కడ హాజరయ్యే అన్ని శాఖల అధికారుల దష్టికి తీసుకుని వెళ్లి,తద్వారా పరిష్కారం పొందాల్సిందిగా ఆర్. డి. ఓ. పిలుపు నిచ్చారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం కోవూరు రోడ్ లోని కళాకారుల సాధన కార్యాలయం వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాద్ అధ్యక్షత వహించగా జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ కళలు అంతరిస్తున్న నేటి తరుణంలో కళాకారుల సంక్షేమం దష్టిలో పెట్టుకుని అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం పాటుపడటం అభినందనీయమని అన్నారు. రాఘవేంద్ర కళాపరిషత్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, అన్నమయ్య సాహిత్య సేవ సంస్థ కార్యదర్శి శేషగిరిరావు మాట్లాడుతూ పద్య పౌరాణిక నాటకాలు బ్రతికి బట్ట కడుతున్నాయంటే మీలాంటి కళాకారులు కళాభిమానులు కళా పోషకులు ద్వారా సజీవంగా ఉన్నాయని అన్నారు. పద్య కవి మార్తాటి ఈశ్వరగోపాల్, దండోరా దాసు మాట్లాడారు. కళాకారులు, కవులు,రచయితలు, కళాభిమానులు, భజన గురువులతో పాటు గండ్ల హరి ప్రసాదు బోధి, మొసలి బ్రహ్మయ్య, పి గాంధీ, వి.రాఘవేంద్ర, మేడికొండ భాస్కర్, వెంకటేశ్వర్లు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కళాకారులు

పశువులకు వైద్యసేవలు

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని పందలపాడు, పాలూరు గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు మంగళవారం నిర్వహించారు. దూడలు, గేదలకు డివర్మింగ్ మందులు, కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్, చూడి పరీక్షలు సాధారణ వ్యాధులకు మందులు, ఖనిజ లవణాల మిశ్రమమును పశు పోషకులకు ఉచితంగా ఇచ్చారు. కందుకూరు పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్, మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ ,పశు వైద్య సిబ్బంది ,జెవిఒ వెంకటేశ్వర్లు జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు, గ్రామ నాయకులు కంజుల.రామచంద్రారెడ్డి, కూనం.సింగారెడ్డి,సురే ప్రభాకరరెడ్డి, వినోద్ రెడ్డి ఉన్నారు.

లెనిన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కోటారెడ్డిభవన్లో మంగళవారం లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బి సురేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆ పార్టీ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు కమ్యూనిజం వ్యాప్తి చెందటంలో లెనిన్ పాత్ర గొప్పదన్నారు. సోవియట్ రష్యా ఉద్యమాల తర్వాత ప్రపంచ దేశాలకి కమ్యూనిస్టు పార్టీలు వ్యాప్తి చెందయన్నారు. సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూలెనిన్ జీవితం పేద ప్రజలను సంపన్నులు చేయడమేనన్నారు.ఇప్పటికీ ఆయన భౌతికఖాయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలు సందర్శార్థం అందుబాటులో ఉంచారని అంతటి గొప్ప మహా వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అన్నారు. ఎఐటియుసి అధ్యక్షులు

లెనిన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఐ నాయకులు

కార్యదర్శులు కే మురళి, వై ఆనంద్ మోహన్, కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, నత్త రామారావు, డి ఆదినారాయణ, ఉప్పుటూరు మాధవరావు, ఎన్ నరసయ్య, ఏఐవైఎఫ్ అధ్యక్షులు కార్యదర్శులు సిహెచ్ దుర్గాప్రసాద్, బి చంద్రమోహన్, పార్టీ నాయకులు హరిబాబు, కోటేశ్వరరావు, సీతారామయ్య, వీరాంజనేయులు పాల్గొన్నారు.

చెన్నకేశవులు సేవలు భేష్..

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు మండలం మాచవరం పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవులు అందించిన సేవలు మరువలేని అని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని మాచవరం వైద్య ధికారిగా విధులను నిర్వహిస్తున్న డాక్టర్ ఇ చెన్నకేశవులు ఏడీగా పదోన్నతి పొందిన సందర్భంగా కందుకూరు ఎడి కార్యాలయంలో వీడ్కోలు సభ మంగళవారం జరిగింది. ఈ సభకు ఎడి డాక్టర్ శ్రీధర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయనతోపాటు పలువురు వ క్తులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడము లో చెన్నకేశ్వలు ఎప్పుడు ముందు ఉండేవారని చెప్పారు. వలేటివారిపాలెం, లింగసముద్రం,

చెన్నకేశవులుని సత్కరిస్తున్న సిబ్బంది

పొన్నలూరు మండలం లోని గ్రామాలలో విధులను నిర్వహించారని పేర్కొన్నారు. చెన్నకేశవులు మాట్లాడుతూ ఉన్నత అధికారులు, సిబ్బంది, రైతులు సహాయ సహకారాలతో విధులను నిర్వహించానని చెప్పారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాల లతో ఘనంగా సన్మానించారు.డాక్టర్లు జె వి చంద్రమోహన్, బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీకాంత్, వంశీ ఉన్నారు.

పిఆర్‌సి చైర్మన్‌ను నియమించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నెల్లూరు : 12వ పి ఆర్ సి చైర్మన్ ని నియమించాలని, ఉపాధ్యాయులకు తక్షణం పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరుతూ కలెక్టర్ ఒ. ఆనంద్ కి యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు, జి వి చలపతి శర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం సి . అచ్చయ్య, జిల్లా కోశాధికారి ఏ. మురళీధర్ రావు,జిల్లా కార్యదర్శులు ఎస్ కె. ఖాజావలి, కె. నాగిరెడ్డి, ఎన్. సురేంద్రబాబు ఎన్. రమణయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె. జమీర్ అహ్మద్, రూరల్ ప్రధాన కార్యదర్శి ఎస్ కె. రియాజ్, జి. రవి, కోటిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

"ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఒక దాత సహాయంతో పేదవారికోసం కందుకూరులో వద్దులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడంజరిగింది.ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హాఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ మరియు షంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ

సిపిఎం విస్తృత ప్రచారం

వలేటివారిపాలెంలో మాట్లాడుతున్న జివిబి కుమార్

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

ఫిబ్రవరి 1 2 3 తేదీలలో నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ కోరారు. మహాసభలు జయప్రదం కోరుతూ నెల్లూరులో ప్రారంభమైన ప్రచార జాతా మంగళవారం వలేటివారిపాలెం చేరింది. బస్టాండ్ సెంటర్ లో సిపిఎం ప్రచార జాతా ను ఉద్దేశించి జీవీబీ కుమార్ మాట్లాడారు. గత పాలకులు బటన్ నొక్కుడు తప్ప రాష్ట్ర అభివృద్ధి పై దృష్టిపెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలల గడిచిందని పేర్కొన్నారు. ఈ కాలంలో ప్రజలపై భారాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. సిపిఎం వలేటివారిపాలెం మండల కార్యదర్శి మాదాల రమణయ్య, మండల నాయకులు దార్ల మాధవరావు, కే మాలకొండయ్య, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ, శ్రీకాంత్‌వేణు రమణయ్య పాల్గొన్నారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం

సిపిఎం రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు జీవీబీ కుమార్ తెలిపారు. మహాసభల ప్రచారంలో భాగంగా జరుగుతున్న జీబు ప్రచార జాత మంగళవారం సాయంత్రం లింగసముద్రం వచ్చింది. ఈ సందర్భంగా కోటయ్య తాత సమాధి వద్ద ప్రజలను ఉద్దేశించి జీవీబీ కుమార్ మాట్లాడారు. ప్రచార జాతాలో సిపిఎం నాయకులు సిహెచ్ కొండలరావు,దార్ల మాధవరావు,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, శ్రీకాంత్, రమణయ్య,వేణు పాల్గొన్నారు. సిపిఎం లింగసముద్రం మండల ఇన్చార్జి, నియోజకవర్గ సీనియర్ నాయకులు జి వెంకటేశ్వర్లు నేతృత్వంలో మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభ గోడ పత్రికలను విస్తృతంగా అంటించి ప్రచారం చేశారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : సిపిఎం రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన జిల్లా ప్రచార జాత మంగళవారం గుడ్లూరు చేరుకుంది. సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్మాణం తురిచి గజన పూర్తి చేసి స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .రాళ్లపాడు ప్రాజెక్టుకి సోమశిల జలాలు 1.5 టీఎంసీలు నీరు విడుదల చేసి రాళ్లపాడు ఆయకట్ట రైతులకి సాగునీరు సరఫరా చేసి ఆదుకోవాలని డిమాండు చేశారు జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెంటపడుతూ ఈ మహాసభలలో చర్చించడం జరుగుతుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో దారుణంగా విఫలమైందని విమర్శించారు. జాత నాయకులు ప్రజానాట్యమండలి నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ గుడ్లూరు సిపిఎం కార్యదర్శి కొట్టే వెంకయ్య సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య రామ కష్టయ్య పాలకీర్తి నాగేశ్వరరావు నేలటూరి తిరుపాలు ఎం వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి సభ్యులు శంకరయ్య రామ్మోహన్ గోపి భాష శివయ్య నరసాపురం సిపిఎం కార్యదర్శి పూనల పొలయ్య రాపూరు మాల్యాద్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు

గుడ్లూరులో ప్రచార జాతాలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన జిల్లా ప్రచార జాత కందుకూరు పట్టణానికి మంగళవారం వచ్చింది. ఈ సందర్భంగా కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ప్రచార జాతకు స్వాగతం పలికింది. పామూరు బస్టాండ్ వద్ద సభ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ అధ్యక్షత జరిగింది. జాతా జిల్లా బాధ్యులు రమణ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో సిపిఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి , 2, 3 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభను ప్రజలందరూ జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం కందుకూరు సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ ప్రజల పక్షాన గ్రామికుల పక్షాన నిలబడి పోట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు పుచ్చలపల్లి సుందరయ్య పుట్టిన గడ్డపై జరుగుతున్నాయన్నారు. జయప్రదం చేయాలన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మున్వర్ సుల్తానా ,ఎస్ పవన్

కందుకూరులో మాట్లాడుతున్న రమణ

కుమార్ ,ఎస్ కే మల్లిక ,ఎం పద్మ ,ఎం ప్రసాద్ ,డిఎం రాయుడు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచార జాత పామూరు బస్టాండ్ నుండి ఎన్టీఆర్ బొమ్మ, పోస్ట్ ఆఫీస్ సెంటర్, అంకమ్మ గుడి మీదగా కొనసాగినది. ఈ ప్రచార జాతరలో ప్రజానాట్య మండలి కళాకారులు అభ్యుద గీతాలు ప్రజా సమస్యల మీద పాటలు పాడారు.